**తెలంగాణ ప్రభుత్వము**

**దేవాదాయ-ధర్మాదాయ శాఖ**

**శ్రీ జ్ఞానసరస్వతి దేవస్థానము బాసర గ్రా|| మం|| నిర్మల్ జిల్లా**

జి.ఓ.ఎం.ఎస్.నెం.888, రెవిన్యూ (దేవాదాయ-1) శాఖ, తేది:08/12/2000 రీడ్ విత్

జి.ఓ.ఎం.ఎస్.నెం.261, రెవిన్యూ (దేవాదాయ-1) శాఖ, తేది:20/05/2002ను అనుసరించి

**నోటిఫికేషన్ నం. బి/807/2020, తేదీ:22/10/2020**

శ్రీయుత కమీషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ వారి ఉత్తర్వులు Rc.No.F1/14633/2019, తేది:19.06.2020 ను అనుసరించి శ్రీ జ్ఞానసరస్వతి దేవస్థానము, బాసర నందు పనిచేయుటకు అర్హులైన హిందూ మతస్థులు, హిందూ ధర్మానికి నిబద్ధత ఉన్న అభ్యర్థుల నుండి శ్రీ విద్య పారాయణదార్ గ్రేడ్-II నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

| పోస్టు వివరములు | ఖాళీల సంఖ్య |
|---|---|
| శ్రీ విద్య పారాయణదార్ గ్రేడ్-II | ఒకటి (01) |

దరఖాస్తుదారులు పూర్తి చేసిన దరఖాస్తులను కార్యనిర్వహణాధికారి, శ్రీ జ్ఞానసరస్వతి దేవస్థానం, బాసర గ్రా||మం||, నిర్మల్ జిల్లాకు తేది:23/11/2020 లోగా చేరేలా పంపాలి.

**గమనిక:-** దరఖాస్తుదారులు పూర్తివివరములకై దేవాదాయ ధర్మాదాయ శాఖ వెబ్ సైట్ www.endowments.ts.nic.in ను చూడగలరు మరియు దరఖాస్తు ఫారం డౌన్లోడ్ చేసుకోగలరు.

**దరఖాస్తుదారులు ఈ క్రింది అంశాలలో సర్టిఫికెట్స్ కలిగి ఉండాలి**

1. పై పోస్టుకు గాను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ చే గుర్తింపు పొందిన సంస్థల నుండి శ్రీ విద్య పారాయణ మరియు ఉపాసక సర్టిఫికెట్లు కలిగి ఉండవలెను.
2. హిందూ ధర్మానికి నిబద్ధత ఉన్న వ్యక్తులు మాత్రమే దరఖాస్తు చేయగలరు.
3. అభ్యర్థులు నోటిఫికేషన్ తేదీ నాటికి 20 సంవత్సరాల వయోపరిమితి పూర్తి అయి 30 సంవత్సరాలు పైబడి ఉండకూడదు. 4 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివిన పాఠశాల ధ్రువీకరణ పత్రములు లేదా సంబంధిత అధికారిచే జారీచేయబడిన స్థానికత ధ్రువీకరణ పత్రములు గత 7 సంవత్సరములవి సమర్పించవలెను.
4. దేవాదాయ చట్టం 30/87 లోని నిబంధన 37 ప్రకారము పై దేవాలయము నందు అనుసరించు శాక్తేయ ఆగమ సాంప్రదాయములు తెలిసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

దరఖాస్తుదారులు పైన పొందుపరిచిన సర్టిఫికెట్స్, వయసు ధృవీకరణకు సంబంధించిన సర్టిఫికెట్, రెండు (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి పూర్తిచేసిన దరఖాస్తులు, కార్యనిర్వహణాధికారి, శ్రీ జ్ఞానసరస్వతి దేవస్థానము, బాసర గ్రా|| మం|| నిర్మల్ జిల్లాకు తేదీ:23/11/2020 లోగా చేరేలా పంపాలి.

అసంపూర్ణ మరియు గడువు తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు పరిగణలోనికి తీసుకొనబడవు. కవరుపై దరఖాస్తుదారుని చిరునామా (ఫోన్ నెంబరు మరియు ఈ-మెయిల్ ఐ.డి కలిగియున్న పక్షములో అట్టి వివరములను) తప్పనిసరిగా పొందుపరచవలెను.

పాలనరీత్యా సెలెక్షన్లను వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు కార్యనిర్వహణాధికారికి సర్వ హక్కులు వున్నాయి.

కార్యనిర్వహణాధికారి
శ్రీ జ్ఞాన సరస్వతీ దేవస్థానం
గ్రా. & మం. బాసర
జిల్లా: నిర్మల్ (తెలంగాణ రాష్ట్రం)